17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
09 శుక్రవారం, ఆగస్టు 2024 పేజీలు: 08

## హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్



రాయచోటి, మేజర్ న్యూస్ :గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పథకంపై సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు మొత్తం 78221 ఇళ్ళు కేటాయించబడ్డాయని, వీటిల్లో... 82% గ్రౌండింగ్ అయ్యాయని మిగతా వాటిని త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా, మదనపల్లిలో మాత్రమే కొంత మెరుగ్గా 46% పూర్తయ్యాయని, మిగతా నియోజకవర్గాలలో త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇదివరకే ఈ పథకం కింద రిజిస్టర్ అయిన లబ్దిదారులు కొత్త పథకంలోకి మారడానికి వీలు లేదన్నారు. జియో ట్యాగ్ చేయబడని 893 ఇళ్లను త్వరగా జియో ట్యాగ్ చేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్, రాజంపేట మరియు మదనపల్లి సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డిఓ, వారంలో కనీసం మూడుసార్లు ఇళ్ల నిర్మాణం పై సమీక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చండి



పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరు మండలం, యర్రగుంటపల్లి పంచాయితీ, ముదుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీకి నీటి సమస్య ఉండడంతో గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ నిధుల కింద 9.84 లక్షల వ్యయంతో 29-4-2023వ సంవత్సరంలో ఎస్సీ కాలనీ వాసుల కొరకు బోరు వేశారు. బోరు వేసినప్పటి నుంచి ఎస్సీ కాలనీకి ప్రత్యేక పైప్ లైన్ వెయ్యకుండా ఉండడంతో ముదుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీవాసులు వారి సమస్యను గత సంవత్సరం కాలం నుంచి పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించకపోవడంతో ముదుపులవేములవారిపల్లి ఎస్సీ కాలనీవాసులు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు కి వారి సమస్యను తెలియజేయడంతో ఆయన అన్నమయ్య జిల్లా పంచాయతీ రాజ్ జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో జిల్లా అధికారులు స్పందించి ముదుపుల వేములవారిపల్లి ఎస్సీకాలనీలో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని పీలేరు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి కి ఆదేశాలు ఇవ్వడంతో వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఎస్సీ కాలనీ సందర్శించి నీటి సమస్యను తీర్చాలని కోరడంతో నేడు ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ నాగరాజు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి కాలనీని సందర్శించి త్వరలో ఎస్సీ కాలనీ కి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసి ,సింటెక్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చూస్తామని కాలనీవాసులుగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రారెడ్డి, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, ఎస్సీ కాలనీవాసులు గుండ్లూరు రవీంద్ర, దప్పేపల్లి ఆనంద, గుండ్లూరు నాగేంద్ర, దప్పేపల్లి సురేంద్ర, చీకటి పల్లి మనీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి
### కలెక్టర్లలతో నీతి అయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్ : జిల్లాల ఆశయాలకు అనుగుణంగా అధికారులు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి నీతి అయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం ఆకాంక్ష జిల్లాల ఆశయ సాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతి"పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఇందులో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు, సంబంధిత శాఖల జిల్లాలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ 2018లో "నీతి ఆయోగ్" ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరంకు ఒకసారి.. 6 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేటర్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ - నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలను మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం.. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పై ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకా లను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహ రించాలన్నారు.ఈ కార్యక్ర మంలో డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్,సిపిఓ వెంకట్రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అనురాధ, తదితర అధికారులు హాజరయ్యా రు.

## ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి

### అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: సచివాలయ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అదనపు రాజేష్ చంద్రం సూచించారు. కడప నగరంలో గురువారం ఆయన మధ్యాహ్నం విజిట్ చేశారు. అందులో భాగంగా సెవెన్ రోడ్స్ ఫోర్స్ సచివాలయమును ఆకస్మాత్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా సచివాలయాలకు అటెండెన్స్ రిజిస్టర్లను, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది అందరూ కూడా వారికి కేటాయించిన సమయానికి సచివాలయంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు ఐడీ కార్డ్స్ తప్పనిసరిగా ధరించవలసిందిగా అక్కడ సిబ్బందికి ఆదేశించారు. సర్వీసుల కొరకు వచ్చిన టువంటి ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని వారికి కావాల్సిన సర్వీసులను తక్షణమే చేసి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయాల నందు వారి సమయము మరియు సర్వీస్ల నందు ఎటువంటి నిర్లక్ష్య వైఖరి ఉండిన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని సూచించారు.

## ప్లాస్టిక్ పై మునిసిపల్ కమీషనర్ ఉదార స్వభావం

### - ప్లాస్టిక్ విక్రేతలకు నెల సమయం - ప్లాస్టిక్ వల్ల దుష్ఫలితాలు తెలిపి
### - కమీషనరా..కమీషన్ ఏజెంటా - ప్రొద్దుటూరు వాసుల తీవ్ర నిరసన



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : అధికారులలో తమ అధికారాలను ఉపయోగించి ప్రజల తరుపున నిలవాల్సిన స్థితి. గత ఐదేళ్ళ పాలన ప్రభావం నుంచి ఇంకా తెరుకున్నట్లు కనిపించడం లేదు.అధికారం తమ అబ్బల ఆస్తి తమకు వచ్చినట్లు, జీతం కూడా సదరు సంస్థానం నుంచి ఇస్తున్నట్లు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. అందుకు ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనర్ నిదర్శనం అని ప్రొద్దుటూరు వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందుకు కారణం చంద్రబాబు నాయుడు హయాంలో ప్రతిసారీ భూగర్భ దుస్థితికి, వాతావరణ కాలుష్యానికి అన్నింటికీ ప్లాస్టిక్ కారణం అని చెప్పటమే కాకుండా అధికారులతో ప్లాస్టిక్ నివారణకు కృషి చేయించారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోంది. భవిష్యత్ దార్శనికుడుగా పేరున్న చంద్రబాబు నాయుడు ప్లాస్టిక్ నిషేధం గురించి తెలిపారు. అయితే కడప జిల్లాలో అత్యంత వ్యాపార, వాణిజ్య ప్రాంతం అయిన ప్రొద్దుటూరు పట్టణంలో ప్లాస్టిక్ వాడకం యెదేచ్ఛగా జరుగుతోంది. 2019- 2024 వరకు యెదెచ్ఛగా సాగింది. అయితే ప్రస్తుత కూటమి పాలనలో ప్లాస్టిక్ నిషేధం చేసిన తర్వాత ప్రొద్దుటూరు కమిషనర్ మాత్రం ప్లాస్టిక్ విక్రతలకు తమ సిబ్బందితో సమాచారం 4లో

## కనుల పండుగ అమ్మవారి గ్రామోత్సవం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు వెల్లాల సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు గురువారం తెల్లవారుజామున కలశారాదన తో పూజా కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి.షోడ చోవర పూజ ,అనంతరం మహా స్నపనం,దుర్గా సూక్త హెూమం నిర్వహించారు. అనంతరం అంకాలమ్మ అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రజలు అందరూ కలిసి కనుల పండుగల గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవం లో మంగళ వాయిద్యాలతో చెక్క భజనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు.

**నేడు ఎద్దుల బండలాగుడు పోటీలు**

పెద్ద రంగాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీఅంకాలమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవం సందర్బంగా మూడవ రోజు శుక్రవారం  ఉదయం 10 గంటల నుంచి ఎద్దుల బండలాగుడు పోటీలు గ్రామస్థులు నిర్వహి స్తున్నారు. మొదటి బహుమతి 60 వేలు, ద్వితీయ బహుమతి 40 వేలు, తృతీయ బహుమతి 30 వేలు, నాలుగో బహుమతి 20 వేలు, ఐదవ బహుమతి 15 వేలు , ఆరవ బహుమతి 10 వేలు , ఏడవ బహుమతి 8 వేలు, ఎనిమిదవ బహుమతి 6వేలు, తొమ్మిదవ బహుమతి 5 వేల ఐదు వందలు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క కాడికి 5 వేల రూపాయలు  కన్సిలేషన్ బహుమతిని అందించ నున్నారు. ఈ ఎద్దుల పోటీలకు యాంకర్ గా చిరంజీవి వ్యవహరించ నున్నారు. ఈ కార్యక్రమంలో చుట్టూ పక్కల గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు కోరారు.

## విద్య కమిటీ ఎన్నికల్లో దేశం పార్టీ విజయకేతనం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం  ఒంటిమిట్ట మండలంలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మొత్తం మీద విజయకేతనం ఎగురవేసింది. ఈ సంద ర్భంగా మండల స్థాయి టీడీపీ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈరోజు నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల చైర్మన్, ఉప చైర్మన్లగా తెలుగుదేశం పార్టీ వారే ఎన్నుకోబడడం చాలా సంతో షంగా ఉందని జరగబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరి పాలనలో రాష్ట్రము విద్యారంగంలో ఎంతో పురోగతిలోకి వస్తుందని పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని సంతోషం వ్యక్తం చేస్తూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల ప్రభుత్వ పాఠశా లలకు చెందిన చైర్మన్, ఉప చైర్మన్లు మండల స్థాయి దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యానగర్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా పూల తోటి  పెంచలయ్య



బద్వేల్ మేజర్ న్యూస్: కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ 19 వ వార్డు విద్యానగర్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా పూల తోటి  పెంచలయ్యను నియమించిన స్కూల్ పిల్లల తల్లిదండ్రులు. అనంతరం వార్డు పెద్దలతో విద్యా కమిటీ  చైర్మన్ పెంచలయ్య మాట్లాడుతూ, మన స్కూల్ ను మున్సిపాలిటీ లోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తానని చైర్మన్ పెంచలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,19 వ వార్డు పెద్దలు,వై.గోపయ్య,యాలపల్లి. సుబ్బరాయుడు, ఆదూరి సాంబ శివారెడ్డి, లోబిజీవేముల. రమణారెడ్డి, సుబ్బారెడ్డి.పసుపుల.ఓబులేసు,బొడ్డు బోయనా.రాజా యాదవ్, డబ్బాగుడ్ల శీను,తాతిరెడ్డి. సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## గోశాలలో మిగిలిపోయిన పనులు వెంటనే పూర్తి చేయాలి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని ఉలిమెళ్ళ గుట్టపై ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో నూత నముగా నిర్మించిన గోశాలలో మిగిలిన పనులను పూర్తి చేయాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమి షనర్ రమణారెడ్డిలో గుత్తేదారులకు సూచించారు. సందర్భంగా గురువారం వారు గోశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాల లో మిగిలిపోయిన పనులను తొందరగా పూర్తి చేస్తే ఈనెల 15 నుండి పట్ట ణంలోని ఆవులను గోశాలలో వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 60 ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ ఎంపిక

చిన్నమండెం మేజర్ న్యూస్ : మండలంలోని 60 ప్రభుత్వ పాఠశాల యందు 52 పాఠశాలల్లో స్కూల్ కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి శివా నాయక్ తెలిపారు మిగిలిన ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ద్వారా విద్యా కమిటీ చైర్మన్ ఎన్నుకోవడం జరిగినట్లు ఆయన తెలిపారు మండలంలో ప్రాథమిక పాఠశాలలో 50 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 8 ఉన్నత పాఠశాలలో రెండు ఉన్నందువల్ల గురువారం అన్ని పాఠశాలలో ఎన్నికల ప్రక్రియ ప్రజావాగా జరిగినట్లు ఆయన తెలిపారు హైస్కూల్ యందు కుటాగోల్ల బాబ్జి ని ఎన్నుకోవడం జరిగినట్లు హైస్కూల్ హెడ్మాస్టర్ రెడ్డన్న తెలిపారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## గంగనపల్లె పాఠశాల విద్య కమిటీ చైర్మన్‌గా బత్తుల లత

### వైస్ చైర్మన్‌గా కూర్చేటి ఓంకారం



కాశినాయన మేజర్‌న్యూస్: మండలంలోని గంగనపల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో  చైర్మన్ బత్తుల లత, వైస్ చైర్మన్ గా కూర్చేటి ఓంకారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని టిడిపి నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు జోజయ్య శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన రవీంద్రారెడ్డి, బుసిరెడ్డి రమణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బశిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలను చాకచక్యంగా ఎదుర్కోవాలి

### మిట్స్ విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాసం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం వారు గురువారం "ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి" అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి రవీంద్రనాథ్ సవాలి,ట్రాన్స్ఫర్మేషన్ కోచ్/ఎజైల్ మాస్టర్,సొసైటీ జనరల్,బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి విద్యార్థికి ఇంటర్వ్యూను ఎలా ఎదురుకోవాలనేదే గొప్ప ఛాలెంజ్‌గా ఉందన్నారు.ప్రతి ఇంటర్వ్యూలో కూడా విద్యార్థికి ముఖ్యము తన రెస్యూమేనన్నారు.ప్రస్తుతం ప్రతి ఒక్క ఉద్యోగ అవకాశం గురించి మరియు కంపెనీల గురించి సోషల్ మీడియా అయిన లింక్డ్ ఇన్ లో పొందుపరచడం జరుగుతున్నది.ప్రతి విద్యార్థికి తమ ప్రొఫైల్ ద్వారా లింక్డ్ ఇన్ అకౌంటులో ఖాతాను సృష్టించడం చాలా ముఖ్యమని,ప్రతి ఒక్క కంపెనీ వారు లింక్డ్ ఇన్ లో గల విద్యార్థుల ప్రొఫైల్ ను చూస్తారని,కావున ప్రతి విద్యార్థికి ఇది చాలా అవసరమన్నారు.విద్యార్థులు ఇంటర్వ్యూల్లో సాఫ్ట్ స్కిల్స్,కమ్యూనికేషన్ పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థులు ముఖ్యంగా తమ లక్ష్యాన్ని ఎలా కనుగొనాలి, ప్రీ-ఇంటర్వ్యూ ప్రిపరేషన్,ఇంటర్వ్యూలకు హాజరయ్యే సాంప్రదాయ పద్ధతి,ఇంటర్వ్యూను ఛేదించడానికి ఆధునిక పద్ధతి,మీరు పనిచేయబోయే సంస్థ గురించి జ్ఞానాన్ని పెంచుకోవడం వంటివి చాలా అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.వి.పవన్ కుమార్,విభాగాధిపతి,వెంకటేష్,సహాయ ఆచార్యులు,ఈఈఈ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి : ఎంపీజే




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఎంపీజే సభ్యులు, ఇన్సాఫ్ మాజీ కార్యదర్శి షరీఫ్ లతో కలిసి స్థానిక పుట్టపర్తి సర్కిల్ నందు ప్లకా కార్డులతో నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీ యే ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులుగ మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సై తం కాజేయడానికి ఏకంగా 40 సవరణలు చేసి సవరణ బిల్లును లోక్ సభలో ను, రాజ్యసభలోను ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ బిల్లును ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు పార్లమెంటులో పెట్టకుండా అడ్డుకోవాలని కో రారు. దేశంలో సాయిధబలగాలు, రైల్వే ఆస్తుల తర్వాత సుమారు 9 లక్షల ఎకరాలు 8.7 లక్షల  విలువ చేసే మూడో అతిపెద్ద భూ యజమాని వక్ఫ్ బోర్డు అని గుర్తు చేశారు. ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా యని, వాటిని కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డు కు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశ పెట్టడం వక్ఫ్ ఆస్తులను కాజెయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును  తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి నిరుద్యోగం, పరిశ్రమలు, రైల్వేలు, పోర్టులు ఎయిర్పోర్ట్లు ఇవన్నీ ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే చేపట్టవలసిన కార్యక్రమాలు కానీ వాటిని గాలికి వదిలేసి కేవలం మతపర మైన సమస్యలపై దృష్టి సారించి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. కావున ఈ బిల్లును  ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎలాంటి పరిస్థితిలో అయినా సరే పార్లమెంటుకు బిల్లు రాకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే కడప జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, కార్యదర్శి మహ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం ఎంపీజె కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య ఎన్నికలు



పుల్లంపేట మేజర్ న్యూస్ : కేతరాజు పల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రధానోపాధ్యాయుడు బుదారపు నరేంద్రనాథ్ అధ్యక్షతన ఈరోజు ఉదయం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలకు పర్యవేక్షకుడిగా డిజిటల్ అసిస్టెంట్ పి. నారాయణ, సమన్వయకర్తగా మలవతు శివరామ ప్రసాద్ వ్యవహరించారు. ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకొనగా వారంతా కలిసి పాఠశాల చైర్మన్ ఎంపాటి లక్ష్మీదేవిని, వైస్ చైర్మన్ ఇరువురి గంగయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రశాంతంగా స్కూల్ కమిటీ ఎన్నికలు

### 56 పాఠశాలలు స్కూల్ కమిటీ ఏకగ్రీవం



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని 56 పాఠశాలలో ఏకగ్రీవంగా కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామ కృష్ణుడు తెలిపారు. మండలంలోని 13 పంచాయితీలలో గురువారం మండల ప్రాథమిక యూపీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల స్కూలుకమిటీ ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు వీటిలో 56 పాఠశాలలో ఏకగ్రీవంగా కమిటీ చైర్మన్ ఎన్నుకోగా సరస్వతి పల్లి దళితవాడ ఎంపీపీ స్కూల్ అగ్రహారం ఎంపీపీ స్కూల్ ఎన్నిక ద్వారా కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు మండలంలోని మోడల్ స్కూల్ లో పేరెంట్స్ స్కూల్ కమిటీ ఎన్నికపై ఏకాభిప్రాయం రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా స్కూల్ కమిటీ ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు.

## టిడిపి నేతలను పరామర్శించిన బత్యాల



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట టౌన్ బజారు వీధి నివాసి టీడీపీ నేత మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి "డా,,షేక్ జిలాని బాషా" స్టంట్ వేయించుకొని మరియు సిద్ధవటం మండలం ముమ్మడిగుంటపల్లి గ్రామనివాసి టిడిపి నేత "ఆనె లక్ష్మీనారాయణ" కాలు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద బెడ్ రెస్ట్ లో ఉండగా గురువారం నాడు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి తగు జాగ్రత్తలు తెలియజేసి తొందరగా కోలుకొని మనపటిలాగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తూ, మీకు అన్ని విధాల అందుబాటులో అండగా ఉంటాను భరోసానిచ్చిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండ చర్యలు తీసుకోండి

### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి





పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని మైదుకూరు పోరుమామిళ్ల ప్రధాన రహదారిలోని రైస్ మిల్ , అంబేద్కర్ సర్కిల్ మరియు సాయిబాబా గుడి దగ్గర చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లపై నీరు నిలిచి చెరువును తలపిస్తుంది. దీంతో వాహనదారులు మరియు ప్రజలు వెళ్లాలంటే నీరు లోతుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు చేపట్టి ప్రజలకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కోరారు.

## ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్వాస్థ్య ఆసుపత్రి వైద్యులు పిలుపునిచ్చారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్ఎంఓ ఉమేష్ మరియు డాక్టర్ కృష్ణతేజ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు నగరంలోని వైదేహి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ మరియు సత్సంగ్ ఫౌండేషన్,స్వాస్థ్య ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి పట్టణంలోని నక్కల దిన్నె నందు గల స్వాస్థ్య ఆసుపత్రి నందు ఉచిత గుండె పరీక్ష శిబిరం ప్రారంభమవుతుందన్నారు.ఇందులో భాగంగా గుండెకు సంబంధించిన ఈసీజీ,2డి ఎకో స్కాన్,బ్లడ్ ప్రెజర్,కార్డియాలజిస్ట్,కార్డియో తొరాసిక్ సర్జన్ కన్సల్టేషన్ నిర్వహించబడనన్నారు.కావున ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని తీసుకునిరావాలన్నారు.మరిన్ని వివరాలకు 9491464633,08571-221109 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎంపీపీ స్కూల్ చైర్ పర్సన్ గా దన్యాసి రమాదేవి




వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు ఎస్సీ కాలనీ నందు ఉన్న ఎంపీపీ స్కూల్ చైర్ పర్సన్ గా దన్యాసి రమాదేవిని మరియు కమిటీ సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగింది, స్కూల్ ఉపాధ్యాయుడు నూతన చైర్ పర్సన్ రమాదేవితో ప్రమాణ స్వీకారం చేయించాడు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధిలో ముందుంటా అన్నారు, స్కూల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేయండి

### నూతన ఎస్ఎంసి కమిటీలకు పి.సురేంద్రయాదవ్ సూచన



కురబలకోట,మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని నూతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ పిలుపునిచ్చారు.గురువారం కురబలకోట మండలంలోని తెట్టు,అంగళ్లు,కురబలకోట,ముదివేడుతోపాటు ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఎన్నికైన పాఠశాల పరిపాలన కమిటీ సభ్యులకు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల పరిధిలోని పిల్లల తల్లితండ్రుల సమక్షంలో కమిటీల ఎన్నికలు నిర్వహించారు.అదేవిధంగా ఆయన సమక్షంలో సభ్యులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని,ఇందులో భాగంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీచువారిపల్లి ఎంపీయుపి పాఠశాల చైర్ పర్సన్‌గా సంపతి లక్ష్మీదేవి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బీచువారిపల్లి గ్రామంలోని ఎంపీయుపి పాఠశాల చైర్ పర్సన్, వైస్ చైర్మన్, నెంబర్స్ ని ఎన్నుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ ఇందిర తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీచువారిపల్లి గ్రామంలోని ఎంపియుపి పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు చైర్ పర్సన్ గా సంపతి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ గా ఉట్టి పార్వతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానన్నారు, అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ పాఠశా లలో ఎస్ఎంసి ఎన్నికల ప్రకారం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ సభ్యులను ఎన్నుకో వడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సభ్యులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ సభ్యులు సుబ్బారెడ్డి, ఓబులేసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### వేటూరు రామచంద్రారెడ్డి



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేదీ నుండి జరిగే శ్రావణ మాస మహోత్సవాలకు అందరూ ఆహ్వానితులేనని బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధర్మ ప్రచార మండలి సభ్యులు ఏటూరు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు మొదటి శ్రావణమాస శని వారం సందర్భంగా పాలకొండ్రాయిని ఆలయానికి వెళ్లే భక్తులకు రిమ్స్ సమీ పంలో కాలినడక వెళ్లే దారిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరి గిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈనెల 10వ తేదీ తో పాటు 17,24,31 తేదీలలో శ్రావణమాస శనివారాలు కాబట్టి భక్తాదులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ప్రమాదకరంగా పొంచి ఉన్న ఇంకుడు గుంత



సంబేపల్లి, మేజర్‌న్యూస్ బీఅన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ నాగిరెడ్డి గారి పల్లి ప్రాథమిక పాఠశాల వద్ద గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత ప్రమాదకరంగా మారింది. భారీగా గుంత తది అలాగే వదిలేయడంతో గుంత చుట్టు పిచ్చి మొక్కలు మొలిచాయి. విద్యార్థులు ఆదమరిచి అటువైపు వెళ్తే ప్రమాదం జరిగే అవ కాశం ఉంది. ఈ విషయమై పాఠశాల హెచ్‌ఎం ఓబులేసు ను వివరణ కోర గా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని గుంతను పూడ్చివేస్తామని తెలియ జేశారు.

## కమీషనర్ ఉదార స్వభావం

### మొదటిపేజీ తరువాయి

ఇప్పించి దాడి చేసినట్లు, అప్పటికే వాళ్ళు షాపులు మూసుకున్నట్లు ఒక బిల్డప్ ఇచ్చారు ఆ. తరువాత గురువారం ప్లాస్టిక్ విక్రతలను పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి వారికి వాళ్ల దగ్గర ఉన్న ప్లాస్టిక్ కవర్లను అమ్ముకోవ డానికి ఒక నెల సమయం ఇచ్చారు.మున్సిపల్ కమీషనర్ అధికారి హక్కు ఏంది... ప్లాస్టిక్ నిరోధించడం ఆయన బాధ్యత. కానీ ఆయన వాళ్ళని బుజ్జగిం చి ఒక నెల సమయం ఇచ్చి.. అందులో మీరు అమ్ముకోండి అనడానికి ఆయ నకున్న అధికారం ఉంది అనేది ప్రొద్దుటూరు ప్రజల వాదన. ఇటువంటి కమిషనర్ ఉండి చేసింది... ఎంటి... ఒకవైపు పారేసిన ప్లాస్టిక్ కవర్లను తిని గోమాతలు కడుగుఉబ్బరంతో ఆసువులు పోతుంటే... అవి విలవిలలాడుతూ మరణిస్తూ ఉంటే.. అందుకు ఇటువంటి మున్సిపల్ కమిషనర్లు కారణం కాదా అని ప్రొద్దుటూరు వాసులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.ప్లాస్టిక్ నిషేధం అనేది చేయాల్సిన బాధ్యత మునిసిపల్ కమీషనర్ ది. కానీ మునిసిపల్ కమీషనర్ మాత్రం నెల రోజులు పాటు అమ్ముకోండి అని చెప్పి.ప్లాస్టిక్ వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. చెప్పే హక్కు అతనికెక్కడిది ఈ విధంగా ప్రొద్దుటూరులో గరంగరంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు



కాశినాయన మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం పాఠశాల యాజమాన్య విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. మండలంలోని ఏ గ్రామంలో కూడా ఎటువంటి సమస్యలు జరగకుండా టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి, విజయమ్మ ఆదేశాల మేరకు మండల క్లస్టర్ ఇంచార్జి బసిరెడ్డి రవీంద్రారెడ్డి ప్రతి గ్రామంలో పర్యటించి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. టిడిపి తరపున నిలబడిన చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి గ్రామస్తులతో కలిసి మాట్లాడి గెలుచుటకు కృషి చేశారు. చైర్మెన్గా ఎన్నికైన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో టిడిపి తరఫున నిలబడిన చైర్మన్ లకు విద్యా కమిటీ మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కార్యకర్తలకు, నాయకులకు, విద్యా కమిటీ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## ప్రజా హితమే ప్రభుత్వ ధ్యేయం

### అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ప్రజా హితమే ప్రభుత్వ ద్యేయమని అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం అన్నారు. కడప నగరంలో గురువారం అయన మార్నింగ్ విజిట్ చేశారు ఈ సందర్భంగా సంధ్యా సర్కిల్ ఎరుముక్కపల్లి సర్కిల్ బుగ్గ అగ్రహారం మరియు మామిళ్ళపల్లి ప్రాంతాలను సానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా మొదట సంధ్యా సర్కిల్ వద్ద పారిశుధ్య కార్మికుల యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు విధులకు సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారికి కేటాయించినటువంటి దుస్తులను ధరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటరీ అధికారులకు ఆదేశించారు. సంధ్యా సర్కిల్ వద్ద నుండి ఎరుముక్కపల్లి వరకు జన సంచారం ఎక్కువగా ఉండటం వలన ఉదయాన్నే మెయిన్ రోడ్ స్వీపింగ్ జరిగిన చర్యలు తీసుకోవాలని అనంతరం విధుల నందు శుభ్రం చేసే ప్రక్రియ ఈ విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. బుగ్గ అగ్రహారం మరియు మామిళ్ళపల్లి ప్రాంతాల నందు కచ్చా డ్రైన్ మరమ్మతులు చేయ విధంగా చర్యలు తీసుకోవాలని కాలవలనందు మురికి నీరు రోడ్డుపై ప్రవాహం కాకుండా తరుగు చర్యలు తీసుకోవాలని సానిటరీ విభాగ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఆ ప్రాంతం నందు క్లాత్ వాహనం రోజుకు మూడు ట్రిప్పులు తప్పనిసరిగా తిరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన సానిటరీ విభాగ అధికారులకు ఆదేశించారు. ప్రజల వద్ద నుండి చెత్తన స్వీకరించు సమయం నందు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా స్వీకరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, సానిటేషన్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిలో స్టూడెంట్స్ క్లబ్ ఆవిష్కరణ



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు స్టూడెంట్స్ క్లబ్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్లేస్మెంట్ ప్రాంగణంలో అత్యాధునిక టెక్నాలజీ తో రూపొందించిన పోడియం మరియు మానిటర్ స్క్రీన్ పై కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ స్టూడెంట్ క్లబ్ కోఆర్డినేటర్ కరుణాకర్ మరియు స్టూడెంట్స్ క్లబ్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ సామాజిక , సాంస్కృతిక రంగాల్లో ప్రవేశం విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాలలో డాన్స్, మ్యూజిక్, కోడింగ్, మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై స్టూడెంట్స్ క్లబ్స్ ప్రారంభిస్తున్నామని వివరించారు. ఈ స్టూడెంట్స్ క్లబ్ ప్రవేశం వలన వివిధ కళాశాలల విద్యార్థుల పరిచయం, వివిధ రంగాల వ్యక్తులతో స్నేహం, మానసిక ఒత్తిడి నుండి స్వాంతన, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచు కోవడం వంటి వివిధ అంశాలలో స్టూడెంట్స్ క్లబ్ పాత్ర ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్టూడెంట్స్ క్లబ్ సభ్యుడుగా చేరడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ట్యాక్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్



రాజంపేట, మేజర్‌న్యూస్ : స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీ, రాజం పేటలో గురువారం సెంట్రల్ ట్యాక్స్ డిపార్టు మెంట్, ఎన్.సి.సి మరియు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ వై వెంకటేష్ , ఐఆర్ఎస్, బి శ్యామసుందర్ రాజు, ఇన్ స్పెక్టర్, బి శ్రీనివాసులు, ఇన్ స్పెక్టర్, జి మణికంఠ, హెచ్.పి ఇంజనీర్, కడప జిల్లా, రెడ్ క్రాస్ సొసైటీ నుంచి జి శివశంకర్ రెడ్డి , డాక్టర్ ఎస్.కె అన్సార్ బాషలు విచ్చేశారు. అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని 102 బ్లడ్ యూనిట్స్ ను సేకరించడం జరిగింది. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చుని, ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని, ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్ని రక్తాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ రక్తాన్ని ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారని, యువతీ యువకులు రక్తాన్ని ఇవ్వడం వలన ఎటువంటి అనారోగ్యం గురి కారని, కావున యువతీ యువకులు యదేచ్ఛగా రక్తాన్ని ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎల్ ఓబులపతి, పిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, ఎన్.ఎస్.ఎస్ కేర్ టేక్ ఆఫీసర్ ఎన్ దీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: కడప నగరం చిన్న చౌకు పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ కె.నాగరాజు గారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల చిన్నచౌక్, కడప నందు రక్తహీనత ను నివారించే కార్యక్రమంలో భాగంగా వీక్లీ ఐరన్ పోలిక్ సప్లిమెంట్ ప్రతి గురువారం పాఠశాల యందు విద్యార్థులకు ఐరన్ మాత్రలు ఇస్తారని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) ఇవ్వడంజరుగు తుందని నాగరాజు చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరముల పరిశుభ్రత గురించి ఆరుబయట మలవిసర్జన చేయకూడదని చెప్పారు. మరియు ఆడపిల్లలు 18 సంవత్సరములు దాటిన తర్వాతనే వివాహము చేసుకోనవలేన ని 18 సంవత్సరముల లోపల వివాహము చేసుకున్నట్లయితే మానసికంగా, శారీరకముగా ఎదుగుదల ఉండదు కాబట్టి ఆరోగ్య సమస్యలు ఎదురవు తాయి. మరియు మాత, శిశు మరణములు సంభవించు అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. డాక్టర్ రమేష్ ఆర్.బి.ఎస్.కే కోఆర్డినేటర్ మాట్లాడుతూ రక్తహీనతను నివారించడానికి సకాలంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. తరువాత విద్యార్థులకు టాబ్లెట్ ఐరన్ మ్రింగించడం జరిగినది. కార్యక్రమమునకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉష, యుపి హెచ్ విక లాంగుల కాలనీ డాక్టర్ అనూష, డిప్యూటీ డెమో రమణమ్మ, కుమారి హెచ్. ఈ, రమణ ఆర్.కే.ఎస్.కే, నవీన్ ఆర్.బి.ఎస్.కే, ఏ.ఎన్.ఎం, ఆశలు పాఠ శాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల యాక్సిడెంట్ జరిగి తలకు తీవ్ర గాయమైన భాస్కర్ కుటుంబానికి వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. గురువారం మండల పరిధిలోని తువ్వపల్లి గ్రామంలో నివసించే ఆ కుటుంబానికి రూ. 6 వేలు నగదును ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి అందించారు. ఆమె మాట్లాడుతూ తమ సేవ సంస్థ ద్వారా వివిధ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. యాక్సిడెంట్ అయి సర్జరీ అనంతరం వైద్య ఖర్చుల కోసం నిస్సహాయత స్థితిలో ఉన్న భాస్కర్ కుటుంబానికి తమ ఫౌండేషన్ అండగా నిలవడం జరిగిందన్నారు. ఎవరైనా నిస్సహాయత స్థితిలో ఉంటే వికసిత ఫౌండేషన్ దృష్టికి తేవాలని, తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, దాతలు ముందుకు వచ్చి సమాజంలోని నిస్సహాయులకీ అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ధనుంజయ, విజయ్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి ప్రజా దర్బార్



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల టిడిపి కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని చుట్టూ పక్కల గ్రామాల నుంచీ వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగింది. ఎక్కువ మంది గత వైసీపీ ప్రభుత్వ బాధితులే పెన్షన్లు ,రేషన్ కార్డుల మంజూరు కోసం, విద్య, వైద్య, ఉద్యోగ సహాయం చేయాలని అర్జీలు ఇచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా ఎస్ఎంసిలు పనిచేయాలి

### టిడిపి సీనియర్ నాయకులు గంపల గంగరాజు పిలుపు




మదనపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా నూతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు పనిచేయాలని టిడిపి సీనియర్ నాయకులు గంపల గంగరాజు పిలుపునిచ్చారు.గురువారం చౌడేపల్లి మండలం, కాగతి గ్రామ పంచాయితీ ఎం.పి.యు.పి పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఛైర్మనుగా గువ్వల మధు,ఉపాక్ష్యులుగా గంపల నగేష్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో గ్రామపెద్దలు ఎన్నుకోవడం జరిగింది. టి.డి.పి సీనియర్ నాయకులు గంపల గంగరాజు,గుంజ నాగరాజు రెడ్డి,యర్రబల్లి సుదర్శన రెడ్డి,గంపల రామక్రిష్ణ (బ్యాంకు) టి.నాగరాజ, రెడ్డెమ్మ,గంపల రత్నమ్మల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ జరిగింది.ఈ సందర్భంగా గంపల గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కమిటీల నియామకానికి శ్రీకారం చుట్టారన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన,అభివృద్ధి కోసం ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు.విద్యారంగంలో అవగాహన కలిగిన వారికి మాత్రమే ఈ కమిటీలలో చోటు కల్పించడం జరిగిందన్నారు.అదేవిధంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రశాంతంగా ముగింపు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల ప్రాథమిక పాఠశాలలలో విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నికలను సజావుగా నిర్వహించి అన్నింటినీ కైవసం చేసుకోవడం జరిగినది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా సారే గంగాదేవి, వైస్ చైర్మన్ గురుభారతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసరెడ్డి, యాలటూరు సాంబశివరెడ్డి, బోలా శ్రీనివాసులు శివయ్య యాదవ్ భూమిరెడ్డి సుబ్బిరెడ్డి సారే రామానాయుడు. బిజెపి మండల అధ్యక్షుడు చంద్రఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



కెవిపల్లి, మేజర్ న్యూస్ : కె.వి.పల్లి మండలంలో 73 పాఠశాలల్లో 51 ప్రాథమిక పాఠశాలలు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలు, 13 ఉన్నత పాఠశాలల్లో బుధవారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 73 పాఠశాలలకు గాను 69 పాఠశాలల్లో ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.నాలుగు పాఠశాలల్లో మాత్రం ఓటింగ్ ద్వారా ఎన్నిక జరిగింది. మండల తహసీల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మండల విద్యాశాఖ అధికారులు శ్రీ పి. రెడ్డి భాష , శ్రీ డి. సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో సజావుగా అన్ని పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ సచివాలయాల నుండి సచివాలయ సిబ్బంది ఎన్నికల పరిశీలకులుగా హాజరైనారు.కె.వి.పల్లి ఎస్. ఐ.శ్రీ. రహీముల్లా తమ సిబ్బందితో కలిసి పలు పాఠశాలలను సందర్శించి ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకున్నారు.

## స్కూల్ కమిటీ ఛైర్మెన్‌గా వెంకట సుబ్బయ్య



జమ్మలమడుగు,మేజర్ న్యూస్: వేపరాల గ్రామ ఎంపి పీస్ స్కూల్ యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఎన్నికలు గురువారం జరిగాయి.ఈ ఎన్నికల్లో ఛైర్మెన్ గా కే.వెంకట సుబ్బయ్య,వైస్ ఛైర్మన్ గా ఎం.చౌడమ్మ ఎన్నుకోబడ్డారు. ఎస్ ఎం సి సభ్యులుగా ఎన్.రాము,కే.లక్ష్మి,కే.మాధవి, ఏ.అరుణ, కే.పరమేశ్వర్, వి.పార్వతి,కే.శివరంజని,బి.మునిశంకర్,కే. నందిని, సి.పద్మావతి, జి.లక్ష్మి, సి.భారతి, సి.తిరుమల దాసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## రైతులకు పంటలపై అధికారుల సూచనలు

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి మండలంలోని పెద్దనపాడు గ్రామం లోని పత్తి,కంది పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలన అందించాడు మరియు ఈ -పంట నమోదును పరిశీలించారు. పత్తి పంట సాగు చేసిన రైతులు దుక్కిలో ఎటువంటి ఎరువు వేయని రైతులు ఎకరానికి 50కేజీల డీ.ఏ.పీ.,మరియు 25 గ్రా॥లు పోటాష్ ఎరువులు వేయాలని, తేమ ఆరిన వెంటనే లీటర్ నీటికి – 5 గ్రాముల 19:19:19 నీటిలో కరిగే ఎరువులతో పాటు రసం పీల్చే పురుగుల నివారణకు ఈవిడ క్లోఫిడ్ 0.6 మిల్లీ లీటర్ల ఒక లీటర్ నీటిలో పిచికారి చేయాలని సూచించారు. కందికుంటలో విత్తన రైతు వరుసలో 30 సెంటీమీటర్లకు ఒక మొక్క ఉండే విధంగా పంటని చూసుకోవాలని, ఇలా చేయవడం వల్లబడి చేయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీరు ఇకనైనా మారునా!



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అన్నమయ్య జిల్లాలోనే ప్రముఖ పాఠశాలగా గుర్తింపు పొందిన చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతున్న వేళ కొత్త కమిటీ చైర్మన్‌కు సమస్యల స్వాగతం పలుకుతున్నాయి. పదవుల కోసం ఆరాటపడడం తప్ప అభివృద్ధికి నోచుకోని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాపంగా పరిమళిస్తుంది గత మూడు సంవత్సరాల నుండి వంటశాల పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ విద్యా కమిటీ గాని పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు గానీ చిట్వేల్ లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాని సేవా దృక్పథం కలవారు గానీ ఎవరు కూడా ప్రభుత్వం చేస్తుంది చూస్తామంటున్నారే తప్ప సమస్య పైన స్పందించేటువంటి తత్వం కనబడడం లేదని ప్రజలు వాపోతున్నారు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సినటువంటి ఎన్నికలు రాజకీయాలతో ముడిపడడం విమర్శలకు భావిస్తుంది విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్నారు ఇది వాస్తవం సరేనా మరుగుదొడ్లను అవసరమైన విధంగా కల్పించి విద్యార్థుల సమస్యలు తీరుస్తారని నూతన చైర్మన్కు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేట్ ఇటీవల జరిగిన చిన్న సంఘటన వల్ల తీసివేయడం జరిగింది పాఠశాలలకి రక్షణ లేకుండా పోతుంది తక్షణమే వెంటనే స్పందించి పాఠశాలకు అవసరమైన మెయిన్ గేటును ఏర్పాటు చేస్తారని చేయాలని ముక్తకంఠంతో చిట్వేలు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు విద్యా బోధన పైన కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయని అక్కడ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పూర్తిస్థాయిలో హాజమాయేషి లేదని సాయంత్రం వేళ ఉపాధ్యాయులు ఉండవలసిన టైం కంటే ఇక్కడ ముందుగా వెళుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు తిరిగి పాఠశాలకు పాత రోజులు రావాలని పునర్ వైభవంగా ఉండాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ఎస్సైలుగా నాగ మురళి, విష్ణు నారాయణ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నాగ మురళి, విష్ణు నారాయణలు నియామక మయ్యారు. ఎస్.ఐ. విష్ణు మురళి కలసపాడు మండలం నుంచి బదిలీల భాగంగా యర్రగుంట్లకు నియామకమయ్యారు అలాగే ఎస్.ఐ. విష్ణు నారా యణ పులివెందుల నుంచి యర్రగుంట్లకు బదిలీలో భాగంగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డిని ఆర్కే – వాలీకి బదిలీ కాగా ఎస్ఐ చిరంజీవిని సిద్ధవటంకు బదిలీ చేశారు.

## ఛైర్మన్ నాయబ్ రసూల్ వైస్ ఛైర్మన్ గా రేష్మ ఏకగ్రీవం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ యువ నాయకులు రితీశ్ రెడ్డి మరియు బద్వేల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొజ్జరోశన్న ఆదేశాల మేరకు పోరుమామిల్ల టౌన్ బెస్తవీధి15 వవార్డ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఉర్దూ) నందు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, మరియు వైస్ ఛైర్మన్ లను ఏకగ్రీవకంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట సభ్యులను ఎన్నుకొని అనంతరం ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మస్తాన్ వార్డు మెంబర్ లేత్ మిషన్ షరీఫ్, మొఘల్ రహంతుల్ల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సాయం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల యాక్సిడెంట్ జరిగి తలకు తీవ్ర గాయమైన భాస్కర్ కుటుంబానికి వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. గురువారం మండల పరిధిలోని తువ్వపల్లి గ్రామంలో నివసించే ఆ కుటుంబానికి రూ. 6 వేలు నగదును ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి అందించారు. ఆమె మాట్లాడుతూ తమ సేవ సంస్థ ద్వారా వివిధ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. యాక్సిడెంట్ అయి సర్జరీ అనంతరం వైద్య ఖర్చుల కోసం నిస్సహాయత స్థితిలో ఉన్న భాస్కర్ కుటుంబానికి తమ ఫౌండేషన్ అండగా నిలవడం జరిగిందన్నారు. ఎవరైనా నిస్సహాయత స్థితిలో ఉంటే వికసిత ఫౌండేషన్ దృష్టికి తేవాలని, తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, దాతలు ముందుకు వచ్చి సమాజంలోని నిస్సహాయులకీ అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ధనుంజయ, విజయ్, సుబ్బయ్య పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి ప్రజా దర్బార్



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల టిడిపి కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని చుట్టూ పక్కల గ్రామాల నుంచీ వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగింది. ఎక్కువ మంది గత వైసీపీ ప్రభుత్వ బాధితులే పెన్షన్లు ,రేషన్ కార్డుల మంజూరు కోసం, విద్య, వైద్య, ఉద్యోగ సహాయం చేయాలని అర్జీలు ఇచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా ఎస్ఎంసిలు పనిచేయాలి

## టిడిపి సీనియర్ నాయకులు గంపల గంగరాజు పిలుపు




మదనపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా నూతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు పనిచేయాలని టిడిపి సీనియర్ నాయకులు గంపల గంగరాజు పిలుపునిచ్చారు.గురువారం చౌడేపల్లి మండలం, కాగతి గ్రామ పంచాయితీ ఎం.పి.యు.పి పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఛైర్మనుగా గువ్వల మధు,ఉపాక్ష్యులుగా గంపల నగేష్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో గ్రామపెద్దలు ఎన్నుకోవడం జరిగింది. టి.డి.పి సీనియర్ నాయకులు గంపల గంగరాజు,గుంజ నాగరాజు రెడ్డి,యర్రబల్లి సుదర్శన రెడ్డి,గంపల రామక్రిష్ణ (బ్యాంకు) టి.నాగరాజు, రెడ్డెమ్మ,గంపల రత్నమ్మల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ జరిగింది.ఈ సందర్భంగా గంపల గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కమిటీల నియామకానికి శ్రీకారం చుట్టారన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన,అభివృద్ధి కోసం ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు.విద్యారంగంలో అవగాహన కలిగిన వారికి మాత్రమే ఈ కమిటీలలో చోటు కల్పించడం జరిగిందన్నారు.అదేవిధంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యా కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రశాంతంగా ముగింపు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల ప్రాథమిక పాఠశాలలలో విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నికలను సజావుగా నిర్వహించి అన్నింటినీ కైవసం చేసుకోవడం జరిగినది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా సారే గంగాదేవి, వైస్ చైర్మన్ గురుభారతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసరెడ్డి, యాలటూరు సాంబశివరెడ్డి, బోలా శ్రీనివాసులు శివయ్య యాదవ్ భూమిరెడ్డి సుబ్బిరెడ్డి సారే రామానాయుడు. బిజెపి మండల అధ్యక్షుడు చంద్రఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



కెవిపల్లి, మేజర్ న్యూస్ : కె.వి.పల్లి మండలంలో 73 పాఠశాలల్లో 51 ప్రాథమిక పాఠశాలలు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలు, 13 ఉన్నత పాఠశాలల్లో బుధవారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 73 పాఠశాలలకు గాను 69 పాఠశాలల్లో ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.నాలుగు పాఠశాలల్లో మాత్రం ఓటింగ్ ద్వారా ఎన్నిక జరిగింది. మండల తహసీల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మండల విద్యాశాఖ అధికారులు శ్రీ పి. రెడ్డి భాష , శ్రీ డి. సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో సజావుగా అన్ని పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ సచివాలయాల నుండి సచివాలయ సిబ్బంది ఎన్నికల పరిశీలకులుగా హాజరైనారు.కె.వి.పల్లి ఎస్. ఐ.శ్రీ. రహీముల్లా తమ సిబ్బందితో కలిసి పలు పాఠశాలలను సందర్శించి ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకున్నారు.

# స్కూల్ కమిటీ చైర్మెన్‌గా వెంకట సుబ్బయ్య



జమ్మలమడుగు,మేజర్ న్యూస్: వేపరాల గ్రామ ఎంపి పీస్ స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ ఎన్నికలు గురువారం జరిగాయి.ఈ ఎన్నికల్లో చైర్మెన్ గా కే.వెంకట సుబ్బయ్య,వైస్ చైర్మన్ గా ఎం.చౌడమ్మ ఎన్నుకోబడ్డారు. ఎస్ ఎం సి సభ్యులుగా ఎన్.రాము,కే.లక్ష్మి,కే.మాధవి, ఏ.అరుణ, కే.పరమేశ్వర్, వి.పార్వతి,కే.శివరంజని,బి.మునిశంకర్,కే. నందిని, సి.పద్మావతి, జి.లక్ష్మి, సి.భారతి, సి.తిరుమల దాసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# రైతులకు పంటలపై అధికారుల సూచనలు

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి మండలంలోని పెద్దనపాడు గ్రామం లోని పత్తి,కంది పంటలను పరిశీలించారు. రైతులకు పలు నూచనలన అందించాడు మరియు ఈ -పంట నమోదును పరిశీలించారు. పత్తి పంట సాగు చేసిన రైతులు దుక్కిలో ఎటువంటి ఎరువు వేయని రైతులు ఎకరానికి 50కేజీల డీ.ఏ.పీ.మరియు 25 గ్రా॥లు పోటాష్ ఎరువులు వేయాలని, తేమ ఆరిన వెంటనే లీటర్ నీటికి – 5 గ్రాముల 19:19:19 నీటిలో కరిగే ఎరువులతో పాటు రసం పీల్చే పురుగుల నివారణకు ఈవిడ క్లోఫిడ్ 0.6 మిల్లీ లీటర్ల ఒక లీటర్ నీటిలో పిచికారి చేయాలని సూచించారు. కందికుంటలో విత్తన రైతు వరుసలో 30 సెంటీమీటర్లకు ఒక మొక్క ఉండే విధంగా పంటని చూసుకోవాలని, ఇలా చేయవడం వల్లబడి చేయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీరు ఇకనైనా మారునా!



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అన్నమయ్య జిల్లాలోనే ప్రముఖ పాఠశాలగా గుర్తింపు పొందిన చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతున్న వేళ కొత్త కమిటీ చైర్మన్‌కు సమస్యల స్వాగతం పలుకుతున్నాయి. పదవుల కోసం ఆరాటపడడం తప్ప అభివృద్ధికి నోచుకోని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాపంగా పరిమళిస్తుంది గత మూడు సంవత్సరాల నుండి వంటశాల పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ విద్యా కమిటీ గాని పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు గానీ చిట్వేల్ లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాని సేవా దృక్పథం కలవారు గానీ ఎవరు కూడా ప్రభుత్వం చేస్తుంది చూస్తామంటున్నారే తప్ప సమస్య పైన స్పందించేటువంటి తత్వం కనబడడం లేదని ప్రజలు వాపోతున్నారు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సినటువంటి ఎన్నికలు రాజకీయాలతో ముడిపడడం విమర్శలకు భావిస్తుంది విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్నారు ఇది వాస్తవం సరేనా మరుగుదొడ్లను అవసరమైన విధంగా కల్పించి విద్యార్థుల సమస్యలు తీరుస్తారని నూతన చైర్మన్కు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేట్ ఇటీవల జరిగిన చిన్న సంఘటన వల్ల తీసివేయడం జరిగింది పాఠశాలలకి రక్షణ లేకుండా పోతుంది తక్షణమే వెంటనే స్పందించి పాఠశాలకు అవసరమైన మెయిన్ గేటును ఏర్పాటు చేస్తారని చేయాలని ముక్తకంఠంతో చిట్వేలు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు విద్యా బోధన పైన కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయని అక్కడ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు పూర్తిస్థాయిలో హాజమాయేషి లేదని సాయంత్రం వేళ ఉపాధ్యాయులు ఉండవలసిన టైం కంటే ఇక్కడ ముందుగా వెళుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు తిరిగి పాఠశాలకు పాత రోజులు రావాలని పునర్ వైభవంగా ఉండాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన ఎస్సైలుగా నాగ మురళి, విష్ణు నారాయణ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నాగ మురళి, విష్ణు నారాయణలు నియామక మయ్యారు. ఎస్.ఐ. విష్ణు మురళి కలసపాడు మండలం నుంచి బదిలీల భాగంగా యర్రగుంట్లకు నియామకమయ్యారు అలాగే ఎస్.ఐ. విష్ణు నారా యణ పులివెందుల నుంచి యర్రగుంట్లకు బదిలీలో భాగంగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డిని ఆర్కే – వాలీకి బదిలీ కాగా ఎస్ఐ చిరంజీవిని సిద్ధవటంకు బదిలీ చేశారు.

# చైర్మన్ నాయబ్ రసూల్ వైస్ చైర్మన్ గా రేష్మ ఏకగ్రీవం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ యువ నాయకులు రితీశ్ రెడ్డి మరియు బద్వేల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొజ్జరోశన్న ఆదేశాల మేరకు పోరుమామిల్ల టౌన్ బెస్తవీధి15 వవార్డ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఉర్దూ) నందు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, మరియు వైస్ చైర్మన్ లను ఏకగ్రీవకంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట సభ్యులను ఎన్నుకొని అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మస్తాన్ వార్డు మెంబర్ లేత్ మిషన్ షరీఫ్, మొఘల్ రహంతుల్ల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి మురళితో టిడిపి శ్రేణులు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్: పులివెందుల డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మురళిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల డి.యస్.పి బి. మురళి నాయిక్‌ని డిఎస్‌పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డిలి,వెంపల్లె మండల టీడీపీ పరిశీలకుడు టీడీపీ సీనియర్ నేత బిజ్జుగట్టు రఘునాథరెడ్డి కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించి పలు విషయాలు వారితో ముచ్చటించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ ఛైర్మన్‌గా కౌసల్య దేవి



తొండూరు. మేజర్‌న్యూస్ :తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో గురువారం విద్యా కమిటీ ఎన్నికలలో విద్యా కమిటీ చైర్మన్ గా దిద్దేకుంట కౌసల్యాదేవి పోటీలో గెలిచారు. వైస్ చైర్మన్ గా కోప్పల సునీత ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కౌసల్య మాట్లాడుతూ మానవుడు పుట్టినప్పటినుంచి మనిషిగా తయారయ్యే వరకు ఇంద్రియాలు మేధస్సు హృదయము ఒకదానికొకటి ప్రదర్శించే అభిరుచులను సుస్థిరపరిచేది విద్య అని, మనిషిలోని అత్యుత్తమైన శారీరక మానసిక ఆధ్యాత్మిక శక్తులను బహిర్గతం చేసేది విద్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ లలిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

### గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ

వేంపల్లె మేజర్ న్యూస్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గండిక్షేత్రంలో నాలుగు శనివారాల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ పేర్కొన్నారు. కడప రిమ్స్, గండి దేవస్థానం ఉమ్మడి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రావణమాసం శనివారాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. గండిక్షేత్రానికి విచ్చేసే భక్తులు తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానంలో పాలుపంచుకునేందుకు భక్తులు 8106473271 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## వైసిపి మహిళా అధ్యక్షురాలు మిరియాల సురేఖ ఘోర ఓటమి



రాజంపేట. మేజర్‌న్యూస్ : రాజంపేట మండలం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో చైర్మన్ గా వైసిపి మహిళా అధ్యక్షురాలు మిరియాల సురేఖ ఘోర ఓటమి చెందారు.పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో చైర్మన్ పదవి కోసం అనుమల గుండం నాగరాజు తో ఆమె పోటీకి దిగారు.కూటమి సానుభూతి పరుడు అనుమల గుండం నాగరాజు కు 20 ఓట్లు రాగా, రాజంపేట వైసీపీ మహిళా అధ్యక్షురాలు రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అనుచరులు మిర్యాల సురేఖ కు 3 ఓట్లు రెబల్ అభ్యర్థి కి 1 ఓట్లు వచ్చినాయి.దీనితో అనుమల గుండం నాగరాజు చైర్మన్ గా పిడుగు సుమతి వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి నేతలు గెలుపొందిన వారిని పూల మాలలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త బోయిన పల్లె జెడ్ పి పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



రాజంపేట, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధి కారి యు.శివ ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు భారతి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు. తరగతుల నిర్వహణ,నిధుల విని యోగం,ప్రభుత్వ పథకాల అమలు తీరు పై విద్యా కమిటీలు నిరంతరం పర్యవేక్షిస్తాయనీ ఆమె తెలియ జేశారు.ఈ సందర్భం గా జరిగిన ఎన్నికల్లో పాఠశాల కమిటీ చైర్మన్ గా పొలిచెర్ల గోపాల్ రావు,వైస్ చైర్మన్ గా శారద ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ముందస్తు జాగ్రత్తగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ,యస్.శారదా, డి.శ్రీలత, పి.శివయ్య, పి.జనార్ధన్, దండు సుబ్బారెడ్డి, యస్.వి. రామ రాజు,యన్. అమరా వతి,ఎ. శివ ప్రసాద్,చెన్నకేశవులు, యస్.ప్రభాకర్ రావు,పి.యల్.యన్.వి. ప్రసాద్ రావు,పి.డి.యం.ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు,బి. శేషగిరి,దార్ల శ్రీనివాసులు ఆచారి లు ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## తాహసిల్దార్‌ను కలిసిన తెదేపా పట్టణ అధ్యక్షులు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు తాసిల్దారుగా బుధవారం బాధ్యతలు చేపట్టిన రాజసింహా నరేంద్ర గారిని తెదేపా పట్టణ అధ్యక్షులు దాసరి బాబు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు బండి అమర్, బండి తిరుమలేశు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో చోరీ



తొండూరు, మేజర్‌న్యూస్: స్థానిక పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం చోరీకి పాల్పడ్డారు. స్వామి వారికి అలంకరించిన కేజీ వెండి వస్తువులను అపహరించారు. ఆలయం తాళాలు పగలగొట్టి లోపల ఉండే ఆభరణాలను దొంగతనం చేశారని అర్చకుడు నాగరాజు స్వామి తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం ఉదయం విగ్రహానికి ఆలయంలో ఉన్న వెండి వస్తువులను అలంకరించామని వీటిని దొంగలు పట్టపగలు కొట్టుకుపోయారని చెప్పారు సాయంత్రం ఆలయానికి వెళ్లే సరికి తలుపులు తీసి ఉండటానికి గుర్తించి స్థానికులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపార్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## దోమకాటు - ఆరోగ్యానికి చేటు

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోట్నూతలపల్లిలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేయడమైనది. సందర్భంగా సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని. అని పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ జగదీష్. యం.ఎల్.హెచ్.పి. శైలాజ, ఆరోగ్య కార్యకర్తలు షీబారాణి,రమాదేవి ఆశా కార్యకర్త రాజాబీలు పాల్గొన్నారు.

## భారతీయులను స్వాతంత్ర్యం ముంగిట నిలిపింది.. క్విట్ ఇండియా ఉద్యమం

### ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు



వేంపల్లె మేజర్ న్యూస్: భారతీయులను స్వాతంత్ర్యం ముంగిట నిలిపింది క్విట్ ఇండియా ఉద్యమం అని వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. గురువారం కళాశాల చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. చరిత్రశాఖ అధ్యక్షుడు బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాల్లో క్విట్ ఇండియా ఉద్యమం చివరిదని, బ్రిటీష్ వారిని భయపెట్టిన ఉద్యమం అన్నారు. దేశ చరిత్రలో హింసాత్మక పద్ధతిలో సామాన్య ప్రజానీకం నాయకత్వం వహించడం, విదేశీయుల నుంచి సహాయం అందడం క్విట్ ఇండియా ఉద్యమం ప్రత్యేకతలని వివరించారు. బొంబాయిలో జరిగిన సమావేశంలో మహాత్మాగాంధీ డూ ఆర్ డై, కరో యా మరో అనే నినాదంతో ప్రశంగించారని, ఇది మహాత్మాగాంధీ చివరి ప్రశంగమన్నారు. అనంతరం నాలుగేళ్ల పాటు బ్రిటీష్ వారిని భయపెట్టించి, దేశానికి స్వాతంత్ర్యం రావడానికి క్విట్ ఇండియా ఉద్యమం కారణమైందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ మాధవరావు, అధ్యాపకుడు ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యత్వాన్ని రద్దు చేయండి

### ఎంపిడిఓకు వినతిపత్రం అందజేత



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ పరిధిలోని 13వ వార్డు సభ్యునిగా ఉన్న కొత్తూరు మహేష్ సభ్యత్వాన్ని రద్దు చేయా లని టిడిపినేత రజనీ కాంత్ రెడ్డి (సూరి) కోరారు. గురువారం ఎం పిడిఓ దివిజ సంపతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈమేరకు వార్డు సభ్యుడైన కొత్తూరు మహేష్ విజయవాడలోని ఫైబర్ నెట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం చేస్తూ వార్డు సభ్యునిగా చలామణి కావడం పట్ల సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఉద్యోగం చేస్తూ ప్రజాప్రతినిధులుగా ఉండేందుకు వీలు లేదన్నారు. అందుకు స్పందించిన ఎంపిడిఓ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సంబంధిత వార్డు సభ్యునికి నోటీసులు జారీ చేసి, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లో ఎస్.ఐ.లు బదిలీలు

ప్రొద్దుటూరు (క్రైమ్), మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు సబడివియన్ పరిదిలో ఎస్.ఐలను బదిలీచేస్తూ ఎస్ హర్యవర్ధన్ రాజు గురువారం ఆదేశాలు జారీచే శారు. ఆ మేరకు ప్రొద్దుటూరు ఓన్ టౌన్ ఎస్. ఐ.గా శ్రీనివాసులు టూ టౌన్ ఎస్. ఐ లుగా ధనుంజయుడు, రాఘవేంద్ర రెడ్డి త్రీ టౌన్ ఎస్.ఐ గా యోగేంద్ర, ట్రాపిక్ ఎస్. ఐగా భాస్కర్, రూరల్ పోలేస్స్టేషన్ ఎస్. ఐ గా రఫీలను బదిలీ చేశారు. అలాగే రాజుపాలెం మండల ఎస్.ఐ గా వెంకట రమణను నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు.

## బాల్రెడ్డి పల్లెలో విద్యా కమిటీ ఎంపిక



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: బాల్రెడ్డి పల్లి గ్రామంలో విద్యార్థులు తల్లిదండ్రులు చైర్మన్‌గా నరేష్, వైస్ చైర్మన్‌గా జ్యోతిని ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు సుబ్బరామి రెడ్డి అధ్యాపక బృందం పి శ్రీనివాసులు హేమలత వెంకట సుబ్బారెడ్డి మాధవి సుధాకర్ అమర్ కిషోర్ విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఈ పంట నమోదును వేగవంతం చేయండి

### తహసిల్దార్ రమా కుమారి



ముద్దనూరు, మేజర్ న్యూస్: ఈ పంట నమోదును కార్యక్రమాన్ని వేగ వంతం చేయాలని ముద్దనూరు తాసిల్దార్ రమాకుమారి తెలిపారు. ముద్ద నూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఈ పంట నమోదు కార్యక్ర మం పై సమావేశం జరిగింది. వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి వ్యవసా య సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసి ల్దార్ రమాకుమారి మాట్లాడుతూ, ఈ పంట నమోదు కార్యక్రమాన్ని వేగవం తం చేయాలని తెలిపారు. ఈ పంట నమోదు కార్యక్రమానికి సంబం ధించి, వీఆర్వోలు వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని తెలిపారు. అనం తరం ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లా డుతూ వ్యవసాయ, రెవెన్యూ శాఖల అనుసంధానంతో ఈ పంట నమోదును వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## పోలి పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం



రాజంపేట, మేజర్ న్యూస్ : నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వ హించిన ప్రభుత్వ పాఠశాలల్లో యాజమాన్య కమిటీ సం బంధించి పార్లమెంట్ అధ్యక్షు లు చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం టిఎన్ ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పర్యవేక్షణలో పోలి పాఠశాల చైర్మన్ ఎన్నికను ఏకగ్రీవం కాగా కొండగారి వెంకటరమణ ని చైర్మన్ గా ఎంపిక చేయడం అయినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ మహేష్ రాజు,టిడిపి సీనియర్ నాయకులు పసుపులేటి పెంచలయ్య,పాఠశాల మాజీ చైర్మన్ నారాయణ, నాయకులు గుండ్రాజు రమణ రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ల తనిఖీ

### సూర్య ఎఫెక్ట్



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం కత్తెరగండ్ల గ్రామం లో అక్రమంగా వేసిన వెంచర్ ను కుడా వైస్ చైర్మన్ నందన్ తన సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కాలంలో కాశినాయన మండలం కత్తెర గండ్ల పంచాయతీ రెడ్డికొట్టాల గ్రామంలోదాదాపు 11ఏకరముల లేక్ వ్యూ అను వెంచర్ పై సూర్య దినపత్రికలో రియల్ భూదందా...! డీకేట్ భూముల్లో వెంచర్, చెరువు కూడా కబ్జా అని 3 వ తేది శనివారం వచ్చిన కథనం తో కుడా వైస్ చైర్మన్ తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేక్ వ్యూ వెంచర్ పై వచ్చి న ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కుడా ఆఫిసు ద్వారా చర్యలూ తీసుకుంటామని తెలిపారు. ఈ ఇన్స్పెక్షన్ నందు పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## స్కూళ్లమూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఉన్న స్కూళ్లమూసివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకో వాలని సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్య పెంచేటందుకు చర్యలు తీసుకో వాలని ఒకవైపు విజ్ఞప్తి చేస్తుంటే మరోవైపు విద్యార్థుల సంఖ్య తగ్గిందని సాకు చెప్పి పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గమ న్నారు. పంటినొప్పికి తుంటిమీద తన్నినట్లుందని టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గత వైకాపా ప్రభుత్వం జీఓ 117 జారీ చేసి ప్రాథమిక విద్య ఉసురు తీసిందన్నారు. 3,4,5 తరగతులను ప్రాథమిక విద్య నుండి విడగొట్టి ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం చేసిందని మండిపడ్డారు. దీంతో 1, 2 తరగతులు మాత్రమే మిగిలాయని, అందుకు విద్యార్థుల సంఖ్య తగ్గిందని వెల్లడించారు. దీనికంతటికీ కారణం జీఓ 117 అన్నారు. ఈ జిఓ రద్దు కోసం గతంలో టిడిపి కూడా డిమాండ్ చేసిందని, అధికారంలోకి వచ్చా క పట్టించుకోవడం లేదన్నారు. జీఓ 117 ను వెంటనే రద్దు చేసి 3,4,5 తరగ తులను ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా పాఠశాలల కమిటీ ఎన్నికలు

### రెండు చోట్ల ఎన్నికలు ఏకగ్రీవం



రాజుపాళెం,మేజర్ న్యూస్: పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఓ రామస్వామిరెడ్డితెలిపారు. అందులో కుమ్మరపల్లె, అయ్యవారిపల్లె ప్రాథమిక పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయన్నారు. మిగతా పాఠశాలలో చైర్మన్,వైస్ చైర్మన్ లను కమిటీ సభ్యు లు ఎన్నుకున్నారన్నారు. మండలంలోని 28 ప్రాథమిక పాఠశాలలు,2అప్పర్ ప్రైమరీ పాఠశాలలు,8 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు వెల్లాల బాలికల గురుకుల పాఠశాలలో ఎన్నికలు జరిగాయి అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లతోపాటు ఎక్స్ అఫీషియోమెంబర్లు,కో- ఆప్షన్ మెంబర్లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## వైఎస్ వివేకానంద రెడ్డి 74వ జయంతి



పులివెందుల, మేజర్ న్యూస్ : పట్టణంలోని డిగ్రీ కళాశాల వెళ్లే రోడ్డు లో ఉన్న బ్రి యర్ గ్రౌండ్లో వైఎస్ వివేకానంద రెడ్డి ఘాటు వద్ద ఆయన కుమార్తె వైయస్ సు నీత రాజారెడ్డి ప్రకాష్ రెడ్డిలు మాజీ మంత్రి దివంగత వైయస్ వివేకానంద రెడ్డి 74 వ జయంతి వేడుకలను పుర స్కరించుకొని పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన నివా సంలో వైయస్ వివేకానంద రెడ్డి జయంతి వేడుకలను ఘ నంగా నిర్వహించి కేకును వారు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఏ సమస్య పైన అయినా చిన్న పిల్లలు వచ్చి కూడా పిలిస్తే వారి వెంట వెళ్లి వారి సమస్యలను పరిష్కరింప చేసిన గొప్ప వ్యక్తి వైఎస్ వివేకానంద రెడ్డి అన్నారు. ఆయన లేని లోటు ప్రజలకు పూర్తిగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ వివేకానంద రెడ్డి అభిమానులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ధూపదీప నైవేద్యానికి రూ.10 వేలు

### హర్షం వ్యక్తం చేసిన బ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు

వేంపల్లె మేజర్ న్యూస్: ధూపదీప నైవేద్యం కింద ఇచ్చే నిధులను రూ. 5 వేలు నుంచి రూ. 10 వేలు పెంచడం సిఎం చంద్రబాబుకే సాధ్యమైందని బ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాగళంలో అర్చకులు, దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద రూ. 10 వేలు ఇస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని నెరవేర్చడం పట్ల రాష్ట్రంలోని అర్చక సంఘాలు, భక్తులు, బ్రహ్మణ సమాజం సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నైతృత్వంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో ధూపదీప నైవేద్యం కింద రూ. 5 వేలు నుంచి రూ. 10 వేలు పెంచాలని అర్చకులు, సంఘాలు పలుమార్లు విన్నవించినప్పటికీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం దేవాదాయ శాఖ కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని, ధూపదీప నైవేద్యం, అర్చకులకు జీతాలు ఇవ్వలేని దేవాలయాలు సంబంధిత వెబ్సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రం మొత్తంమీద దేవాదాయ శాఖ కింద దాదాపు 27,872 దేవాలయాలు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అలవికాకుండా 3 వేల నుంచి 6 వేల వరకు ప్రైవేటుగా దేవాలయాలు ఉన్నాయన్నారు. అందులో అర్చకులకు కనీసం జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నాయని, ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు.

